క్లుప్తంగా

కొమ్మాల జాతర ఉత్సవ కమిటీ నియామకం

గీసుకొండ : మండలంలోని కొమ్మాల గ్రామంలోని లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు, జాతర సందర్భంగా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో 14 మందితో ఉత్సవ కమిటీని నియమించారు. ఈ మేరకు ఈనెల 15న ఆ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీ సభ్యులుగా కాందూరి రామాచారి (అర్చకుడు), లావుద్య రాజు (దూద్యతండా), కోల వేణు(గీసుకొండ), మోడు వీరేందర్ (దస్రుతండా), బత్తిని భాస్కర్ (మచ్చాపూర్), భూక్య రాంబాబు (నందనాయక్‌తండా), వాంకుడోతు సేవ్ల (విశ్వనాథపురం), లడే రాజేశ్వర్ రావు (ఎలుకుర్తి), కందికొండ రాజ్‌కుమార్ (మనుగొండ), మండల నరేశ్ (ఊకల్), ఇమ్మడి సమ్మయ్య (వంచనగిరి), తాటికాయల స్వరూప (అనంతారం), యారా రాజిరెడ్డి (గంగదేవిపల్లి), కొడగాని శ్రీనాథ్(మరియపురం) నియమితులయ్యారు. కమిటీ ఈనెల 31 బ్రహ్మోత్సవాల ముగింపు వరకు మనుగడలో ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడిగా సురేశ్..



వర్ధన్నపేట : వర్ధన్నపేటకు చెందిన మైస సురేశ్‌కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా స్థానిక ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు నియమించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సురేశ్ ఆదివారం విలేకరులతో మాట్లాడారు. పట్టణంలో పార్టీ బలోపేతానికి పాటుపడతానని చెప్పారు. తనను నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్‌రావు, నాయకులు అనమిరెడ్డి కృష్ణారెడ్డి, కమ్మగోని ప్రభాకర్‌గౌడ్, సిలువేరు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ కార్యవర్గం..



దుగ్గొండి : మండలంలోని బిక్కాజిపల్లిలో మహిళా కాంగ్రెస్ కార్యవర్గాన్ని ఆదివారం నియమించారు. గ్రామ శాఖ అధ్యక్షురాలిగా అంగిరిక కరుణ, ఉపాధ్యక్షులుగా తక్కళ్లపెల్లి రజిత, నల్ల లావణ్య, కార్యదర్శిగా కన్నెబోయిన రమ, సహాయ కార్యదర్శిగా చెలుకలపల్లి సునీత, కోశాధికారిగా ఇజ్జగిరి సత్య, సభ్యులుగా శ్రీలత, సరోజన, రమ, కొంరమ్మ, సునిత, పోషక్క, స్వాతి, ఉదయ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు వెండి సక్కుబాయి వ్యవహరించి నియామక పత్రం అందజేశారు.

'సహ' కమిటీ ప్రధాన కార్యదర్శిగా..



చెన్నారావుపేట : సమాచార హక్కు (సహ) పరిరక్షణ కమిటీ మండల ప్రధాన కార్యదర్శిగా బొల్లెపల్లి స్వామిని నియమించినట్లు మండల అధ్యక్షుడు గోపు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు స్వామికి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం నియామక పత్రం అందజేసి మాట్లాడారు. ఈనెల 21న హనుమకొండలోని అంబేడ్కర్ భవన్‌లో సమాచార హక్కు పరిరక్షణ కమిటీ అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అసెంబ్లీ ఇన్‌చార్జ్ కూస సుదర్శన్ పటేల్, జిల్లా కమిటీ అధ్యక్షుడు కాట కుమారస్వామి, మన్యం వీరేందర్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ యాకూబ్ పాల్గొన్నారు.

ఎంహెచ్‌డీ కమిటీ..



సంగెం : మాదిగ హక్కుల దండోరా (ఎంహెచ్‌డీ) మండల కమిటీని మండల కేంద్రంలో దండోరా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గనిపాక ప్రదీప్ ఆదివారం నియమించారు. అధ్యక్షుడుగా సొరం విజయ్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వేల్పుల హరీశ్, ప్రధాన కార్యదర్శిగా పాలెపాక ప్రేమ్‌నాథ్‌లను నియమించినట్లు పేర్కొన్నారు. మండలంలో దండోరా బలోపేతానికి కృషి చేయాలని కమిటీని ప్రదీప్ కోరారు.

'పూసపల్లి కుట్ర కేసు ఎత్తివేయాలి'

కొత్తగూడ: ఇటీవల న్యూడెమోక్రసీ నాయకులపై పోలీసులు అక్రమంగా పెట్టిన పూసపల్లి కుట్ర కేసును ఎత్తివేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకుడు శ్రీశైలం డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాపాలన అంటూ విప్లవకారులపై అక్రమ కేసులు పెట్టి బీఆర్ఎస్ నిరంకుశ పాలనను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో సోమన్న, మంగన్న, లక్ష్మయ్య, వెంకన్న, ఐలక్క, వెంకటమ్మ పాల్గొన్నారు.

పల్లె దవాఖానలో నీటి తిప్పలు

నర్సంపేట రూరల్ : పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించే లక్ష్యంతో మండలంలోని లక్నేపల్లి శివారులో నిర్మించిన పల్లె దవాఖానకు నీటి తిప్పలు తప్పడం లేదు. ప్రత్యేక వైద్యులను ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నప్పటికీ దవాఖానకు వచ్చిన రోగులకు, అటెండెంట్లకు నీటి తిప్పలు తప్పడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మండలంలోని లక్నేపల్లి శివారులో పల్లె దవాఖానను నిర్మించారు. అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ రానున్న సమయంలో పనులు పూర్తికాకున్నా సంబంధించి అధికారులు పర్యవేక్షించకుండానే ప్రారంభించారు. ఆస్పత్రిని ప్రారంభించి ఆరునెలలు గడిచినా ఇప్పటివరకు నీటి సమస్యను మాత్రం పరిష్కరించలేదు. ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, సంబంధిత కాంట్రాక్టర్ చేతులు దులిపేసి వెళ్లిపోయాడనే విమర్శలు ఉన్నాయి. పల్లె దవాఖానాకు బోర్ ఏర్పాటు చేయాల్సి ఉంది. లేదా నల్లా కనెక్షన్ అయిన సంబంధిత కాంట్రాక్టర్ ఇవ్వాల్సి ఉన్నా పట్టించుకున్న దాఖలాల్లేవు. పల్లె దవాఖానపై ట్యాంక్, పైప్‌లైన్ వేయించి వదిలేసిన దుస్థితి నెలకొంది. ఈ క్రమంలో ఆస్పత్రికి వచ్చే సిబ్బందికి, రోగులకు ఇబ్బంది ఎదురౌతోంది. వాటర్ ట్యాంక్ సైతం ఆస్పత్రికి సమీపంలోనే ఉన్నా కనీసం పట్టించుకోవడం లేదని రోగులు అసహనం



వ్యక్తం చేశారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు స్పందించి ఆస్పత్రికి నల్లా కనెక్షన్ ఇప్పించాలని జనం కోరుతున్నారు.

నేటి నుంచి 'పది' పరీక్షలు

చెన్నారావుపేట : నేటి (సోమవారం) నుంచి పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ రత్నమాల తెలిపారు. మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్‌లోని సెంటర్‌ను చీఫ్ సూపరింటెండెంట్ (సీఎస్) ప్రసన్నలక్ష్మి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మీడియాతో మాట్లాడారు. అమీనాబాద్ మోడల్ స్కూల్ సెంటర్‌లో 240 మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. డీఓగా చంద్రమౌళి, ఇన్విజిలేటర్లుగా 12 మంది వ్యవహరించనున్నట్లు చెప్పారు. అలాగే చెన్నారావుపేట సెంటర్‌లో 129 మంది విద్యార్థులు పరీక్ష రాయనుండగా డీఓగా వెంకటరాంనర్సయ్య, సీఎస్‌గా పాపమ్మ, ఇన్విజిలేటరులుగా ఏడుగురు వ్యవహరించనున్నట్లు ఎంఈఓ వివరించారు.



చెన్నారావుపేట : అమీనాబాద్ పరీక్ష సెంటర్‌లో ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీఎస్ ప్రసన్నలక్ష్మి

అరగంట ముందే హాజరు కావాలి

దుగ్గొండి : విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రానికి హాజరు కావాలని సీఎస్ ఎలగొండ రామస్వామి తెలిపారు. మండల కేంద్రంలోని హైస్కూల్‌లో 150 మంది, మల్లంపల్లి హైస్కూల్‌లో 120 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- మేరు సంఘం జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్

నెక్కొండ : అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మేరు సంఘం జిల్లా అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ తెలిపారు. మేరు కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిన క్రమంలో ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఇందిరాగాంధీ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటానికి ఆదివారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన కొద్ది రోజుల్లోనే బీసీలకు 16 కార్పొరేషన్లు ప్రకటించడం హర్షణీయమని చెప్పారు. అనేక ఏళ్లుగా మేరు సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ ఉన్నా గత ప్రభుత్వాలు విస్మరించాయని విమర్శించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన మేరు కులస్తులందరూ వినియోగించుకుని



క్షీరాభిషేకం చేస్తున్న హరిప్రసాద్, నాయకులు

ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. కులస్తులకు సంఘం అండగా ఉంటుందని, పథకాల అమలులో తోడ్పాటు అందిస్తుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి కొత్తకొండ గణేశ్, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెండ్యాల శ్రీనివాస్, రామగిరి సతీశ్, నాయకులు కీర్తి అనిల్, ఉప్పలయ్య, నర్సింహస్వామి, సురేశ్, లక్ష్మయ్య, చందర్, శ్రీకాంత్, రజిత, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో ఆటో కార్మికుల చేరిక



కాంగ్రెస్‌లో చేరిన నాయకులతో మాధవరెడ్డి

నర్సంపేట : తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు ఆకుతోట ఇంద్రసేనారెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇస్తం కుమార్, పట్టణ ఇన్‌చార్జ్ కొమ్ము వినయ్ సమక్షంలో సుమారు 70 మంది కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరారు. ఈ సందర్భంగా వారికి స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటానని చెప్పారు. కార్మికులకు అండగా ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, తదితరులు పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

రాయపర్తి : పున్నామ నరకం నుంచి కాపాడాల్సిన కుమారుడు లేకపోవడంతో తండ్రికి కూతురు తలకొరివి పెట్టిన విషాదకర ఘటన మండలంలోని పెర్కవేడు గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మేకల యాదగిరి మృతి చెందగా అతనికి కొడుకులు లేరు. ఇద్దరు కుమార్తెలు ఉండడంతో పెద్ద కూతురు రచన తండ్రికి తలకొరివి పెట్టింది. ఈ ఘటన గ్రామస్తులను కంటతడి పెట్టించింది. గ్రామంలో విషాదం నెలకొంది.



తలకొరివి పెట్టడానికి వస్తున్న రచన

పాట.. సామాజిక ఉద్యమానికి బాట



పాటల సీడీని ఆవిష్కరిస్తున్న వెంకటేశ్వర్లు

ఖిలా వరంగల్/కాశిబుగ్గ: సామాజిక ఉద్యమాలను బలోపేతం చేయడానికి, ప్రజల్లోకి తీసుకుపోవడానికి పాట ఒక సాధనంగా ఉపయోగపడుతుందని ఆరె కుల సంక్షేమ సంఘం నాయకులు నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. వరంగల్ శివనగర్‌లోని సాయి కాన్వెన్షన్ హాల్‌లో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు సోమిడి అంజన్‌రావు ఆధ్వర్యంలో రూపొందించిన సామాజిక ఉద్యమాల పాటల సీడీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆరెకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శెట్టిపల్లి శివాజీ, నాగుర్ల వెంకటేశ్వర్లు హాజరై అంజన్‌రావుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో బీసీ జాబితాలో ఆరె కులం ఉన్నప్పటికీ కేంద్రంలో ఓబీసీ జాబితాలో లేకపోవడంతో ఆరె కులానికి తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల సంక్షేమమే ధ్యేయం

ఖిలా వరంగల్: ఆర్యవైశ్యుల సంక్షేమాభివృద్ధే తన ధ్యేయమని సంఘం అధ్యక్షుడు మంచాల కృష్ణమూర్తి అన్నారు. వరంగల్ శివనగర్ ఆర్యవైశ్య పరపతి సంఘం భవనంలో సంఘ కార్యదర్శి అంచూరి కిశోర్ అధ్యక్షతన సంఘం సర్వసభ్య సమావేశం, వార్షికోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. కోశాధికారి ప్రవేశపెట్టిన వార్షిక నివేదికను సభ్యులు ఆమోదించారు. అనంతరం ఎన్నికల అధికారులు మానెపల్లి సుధాకర్, బొజ్జ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎనుకున్నారు. సంఘ అధ్యక్షుడిగా మంచాల కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా అంచూరి కిశోర్‌కుమార్, కోశాధికారిగా అయిత కృష్ణమూర్తి, ఆర్యవైశ్య ట్రస్టు చైర్మన్‌గా యెన్నంపల్లి శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా ప్రతాపని రవీందర్, కోశాధికారిగా వేసాల జగదీశ్వర్, పరపతి



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణమూర్తి

సంఘం అధ్యక్షుడిగా ఉప్పుగళ్ల సుధాకర్, కార్యదర్శిగా వంగపల్లి అశోక్, కోశాధికారిగా కూరగాయల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఒరిగంటి విమల, బెజగం రాధిక, సాయిరాం, రేపాల హరిప్రసాద్, చిదురాల శ్రీనివాస్, మంచాల రాణి, రావికంటి అశోక్, శ్రీదేవి, బచ్చు సూరయ్య, త్రివేణి, సుప్రజ, పబ్బ శివశంకర్, సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యమానికి మార్గదర్శి లింగమూర్తి

వరంగల్ చౌరస్తా: విప్లవ శ్రామికవర్గ ఉద్యమానికి లింగమూర్తి అలియాస్ రామారావు మార్గదర్శి అని ఐఎఫ్‌టీయూ జాతీయ కమిటీ అధ్యక్షుడు సాదినేని వెంకటేశ్వరరావు అన్నారు. నగరంలోని 26వ డివిజన్ లక్ష్మీపురం కమ్యూనిటీ హాల్‌లో రాష్ట్ర అధ్యక్షుడు ఆరెల్లి కృష్ణ అధ్యక్షతన ఎఫ్‌టీయూ జాతీయ కమిటీ నాయకుడు కూరపాటి లింగమూర్తి సంతాన సభ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా లింగమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నగరంలో వివిధ కార్మిక ఉద్యమాల్లో పనిచేస్తూనే విప్లవ కార్మిక సంఘాల నిర్మాణానికి లింగమూర్తి కృషి చేశారని గుర్తుచేశారు. ప్రభుత్వ నిర్బంధాన్ని ఎదుర్కొని అనేకసార్లు జైలుకెళ్లారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా, ఇప్పు జాతీయ కమిటీ నాయకుడిగా ఎదిగారని కొనియాడారు. సభలో ఐఎఫ్‌టీయూ జాతీయ కమిటీ సభ్యులు మోహన్, ఎండీ.రాషుద్దీన్, రామకృష్ణ, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జడ సీతారామయ్య, అనురాధ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో లింగమూర్తి కుటుంబ సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్, మానవ హక్కుల వేదిక జిల్లా నాయకుడు బండి కోటేశ్వరరావు, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఏఐకేఎంఎస్ నాయకుడు రాచర్ల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

'కంకర రోడ్డు' కష్టాలు తీరేనా?

ఖానాపురం : కంకర పోసి రోడ్డు నిర్మాణాన్ని వదిలేసిన క్రమంలో ఎదురౌతున్న కష్టాలు తీరేనా..? అంటూ చిలుకమ్మతండా, పర్శనాయక్‌తండా ప్రజలు ఆందోళనకు గురౌతున్నారు. రవాణా కష్టాలు తొలగించే పేరుతో రోడ్డు నిర్మాణానికి గతంలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. నాటి ఎమ్మెల్యే చొరవతో నిధుల మంజూరీ, టెండర్ ప్రక్రియ పూర్తయ్యింది. కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు. త్వరలోనే కష్టాలు తీరతాయని ప్రజలు, వాహనదారులు అనుకుంటున్న తరుణంలోనే కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయకుండానే వదిలేశారు. ప్రజాప్రతినిధుల, అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మండలంలోని చిలుకమ్మతండ, పర్శనాయక్‌తండాలకు సరైన రోడ్డు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న క్రమంలో పర్శనాయక్‌తండాకు వెళ్లే రోడ్డు సరిగా లేక కొన్నేళ్ల క్రితం ట్రాక్టర్ బోల్తాపడి ఐదుగురు మృత్యువాత పడ్డారు. ఈ క్రమంలో సమస్య తీవ్రతను గుర్తించిన నాటి ప్రభుత్వం, ఎమ్మెల్యే చొరవ తీసుకుని బీటీ రోడ్లను మంజూరు చేయించారు. ఐటీడీఏ ద్వారా చిలుకమ్మతండాకు రూ.1.05 కోట్లు, పర్శనాయక్‌తండాకు రూ.1.42 కోట్లు మంజూరు కాగా టెండర్ ప్రక్రియ సైతం పూర్తయ్యింది. కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి కంకర, డస్ట్ పోసి వదిలేసారు. నాటి నుంచి ప్రతీరోజు సదరు తండాల నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి తండావాసులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కంకర పోసిన రొడ్డుపై నుంచి ద్విచక్ర, త్రిచక్ర, ఇతర భారీ వాహనాలు ప్రయాణిస్తున్న క్రమంలో కింద పడిపోతున్న సందర్భాలూ ఉన్నాయని తండావాసులు వాపోతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడచినా సదరు రోడ్లు పనులు మొదలు పెట్టకపోవడంతో ప్రజల్లో అసహనం వ్యక్తమౌతోంది. నిధులు రాకపోవడంతోనే పనులు ఆగిపోయాయని అధికారులు చెబుతుండడంతో ప్రజలు, వాహనదారులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు స్పందించి సదరు రోడ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.



పర్శనాయక్‌తండా వెళ్లే రోడ్డు



చిలుకమ్మతండాకు వెళ్లే దారి

ప్రభుత్వం చొరవ చూపాలి



సుమారు ఎనిమిది నెలల క్రితం కంకరపోసి పనులు చేపట్టారు. అనంతరం కాంట్రాక్టర్ పనులు ఆపేశారు. కంకర రోడ్డుపై ప్రయాణించాలంటే చాలా ఇబ్బందిగా ఉంది. ప్రమాదాలు జరుగుతున్నాయి. ద్విచక్ర, ఇతర వాహనాలు దెబ్బతింటున్నాయి. ఇకనైనా పనులు మొదలెట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ చూపాలి.

-ధరావత్ దేవేందర్, పర్శనాయక్‌తండా

త్వరలో పూర్తి చేయిస్తాం

ఐటీడీఏ నుంచి నిధులు మంజూరు కాగా పనులు ప్రారంభించాము. కాంట్రాక్టర్ పనులు సగం వరకు పూర్తి చేశారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో కాంట్రాక్టర్ పనులు నిలిపేశారు. పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రయత్నిస్తున్నాం. సమస్యను ప్రభుత్వం, ఐటీడీఏ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పనులు ప్రారంభించి పూర్తి చేయిస్తాం.

-చందర్, ఏఈ, ఐటీడీఏ

'ఇనగాల'కు అభినందనలు



సంగెం : కుడా చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇనగాల వెంకట్రాంరెడ్డికి అభినందనలు వెల్లువెత్తాయి. ఆ పార్టీ మండల నాయకులు ఆయన్ను హనుమకొండలోని నివాసంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఆగపాటి రాజు, పులి సాంబయ్య, గుండేటి శ్రీకర్, మెట్టుపల్లి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



సంగెం : మండల కేంద్రానికి చెందిన కంచం ప్రమీల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి ఆమె కొడుకు స్నేహితులు రూ.10 వేల సాయం అందజేశారు. తొలుత కంచం ప్రమీల చిత్రపటానికి ఆమె కొడుకు రాజు టెన్త్ నాటి మిత్రులు నివాళులర్పించారు. అనంతరం పరామర్శించారు. ఆర్థికసాయం అందజేశారు.

తల్లిదండ్రులకు యువతి అప్పగింత

ఖిలా వరంగల్: ఇంటిలో నుంచి బయటికి వెళ్లిపోయిన యువతి ఆచూకీ తెలుసుకుని తల్లిదండ్రులకు ఆదివారం రాత్రి అప్పగించినట్లు ఇన్‌స్పెక్టర్ మల్లయ్య తెలిపారు. వరంగల్ శివనగర్‌కు చెందిన ఓరుగంటి శ్రీనివాస్ కుమార్తె రక్షిత శనివారం ఉదయం ఇంటిలో నుంచి బయటి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. ఆమె ఆచూకీ లభించకపోవడంతో మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్‌లో శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. ఆమె ఆచూకీ తెలుసుకుని తండ్రి శ్రీనివాస్‌కు రక్షితను పోలీసులు అప్పగించారు. కార్యక్రమంలో ఎస్సై గోవర్ధన్, మున్నీరిల్లా, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

భవనానికి నిధులు మంజూరు చేయండి



ఎమ్మెల్యే మాధవరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని ఏకలవ్య సంఘం భవన నిర్మాణం అసంపూర్తిగా ఉన్న నేపథ్యంలో నిధులు మంజూరు చేయాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని సంఘం బాధ్యులు కోరారు. ఈ మేరకు తొలుత వారు ఎమ్మెల్యే మాధవరెడ్డిని అతడి స్వగృహంలో ఆదివారం కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. అనంతరం భవన నిర్మాణ విషయమై ఎమ్మెల్యేతో మాట్లాడారు.

చైర్మన్ పదవి సాంబయ్యకు ఇవ్వాలి

ఎరుకల కార్పొరేషన్ చైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు రాయపురం సాంబయ్యకు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలను సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురం శ్రీనివాస్, మండల అధ్యక్షుడు పులిశేరు జంపయ్య కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎరుకల కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో సంఘం సభ్యులు పల్లకొండ తిరుపతి, పులిశేరు రాజేందర్, వెంకటేష్, మల్లయ్య, సారయ్య, నర్సయ్య, సురేశ్, సాంబరాజు, రాఖేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గూటికి జెడ్పీ వైస్ చైర్మన్



శ్రీరాములుకు కాషాయ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

ఐనవోలు: బీఆర్ఎస్ సీనియర్ ఉద్యమ నాయకుడు, జిల్లా జెడ్పీ వైస్‌చైర్మన్ గజ్జెల శ్రీరాములు కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సమక్షంలో ఆదివారం హైదరాబాద్‌లో బీజేపీలో చేరారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి కాషాయ కండువా కప్పి శ్రీరాములును పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు బీజేపీలో చేరారు. వీరితో పాటు సొసైటీ చైర్మన్ వనం రెడ్డి, వనమాల కనపర్తి ఎంపీటీసీ మేరుగు రాజేందర్, జిల్లా ఆత్మ కమిటీ డైరెక్టర్ పొన్నాల రాజు, గౌడ సంఘం అధ్యక్షుడు కోట నర్సయ్య, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మరుపట్ల నరేష్, నాయకులు రమేష్, రాజు, కృష్ణమూర్తి, శరత్, మురళి, శంకర్, రంజిత్, బీ రమేష్‌లు బీజేపీలో చేరినట్లు బీజేపీ వర్ధన్నపేట ఇన్‌చార్జి ముత్తిరెడ్డి కేశవరెడ్డి తెలిపారు.

నివాళి



నెక్కొండ : మండలంలోని తోపనపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బందారు కుమారస్వామి (54) మృతి చెందగా ఆయన మృతదేహానికి టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుమారస్వామి భార్య సునీతను, పిల్లలను పరామర్శించారు. కుమారస్వామి మృతి పార్టీకి తీరని లోటన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి శివకుమార్, నాయకులు కుసుమ చెన్నకేశవులు, మహిపాల్‌రెడ్డి, కుమారస్వామి, కొత్తపల్లి రత్నం, చాగంటి నారాయణ, జంపయ్య, రాములు పాల్గొన్నారు.